సాక్షి
విశాఖపట్నం
మంగళవారం । 7 । నవంబర్ । 2023



ఎయిర్‌పోర్టుకు కొత్త రూపు
విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయం కొత్త రూపును సంతరించుకోనుంది. IIలో



అర్జీల పరిష్కారంపై దృష్టి
జగనన్నకు చెబుదాం అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి, సత్వరమే పరిష్కరించాలని జేసీ విశ్వనాథన్ ఆదేశించారు. IIలో



2100 మంది రోగుల గుర్తింపు
కంటి వెలుగు శిబిరాల్లో 2100 కేసులు గుర్తించినట్లు ప్రాంతీయ నేత్ర వైద్యశాల సూపరింటెండెంట్ విశ్వామిత్ర తెలిపారు. IIలో

న్యూస్‌రీల్

శారదా పీఠాన్ని సందర్శించిన వైవీ సుబ్బారెడ్డి



పీఠాధిపతితో ముచ్చటిస్తున్న వైవీ సుబ్బారెడ్డి

పెందుర్తి: విశాఖ శ్రీ శారదా పీఠాన్ని వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి సోమవారం సందర్శించారు. పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామీజీ, ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు. ముందుగా పీఠ ఆస్థాన దేవత శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారికి సుబ్బారెడ్డి ప్రత్యేక పూజలు జరిపారు. సుబ్బారెడ్డి వెంట మంత్రి సీదిరి అప్పలరాజు, నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె రాజు, పెందుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి అన్నంరెడ్డి అజయ్‌రాజ్, వార్డు అధ్యక్షుడు మెంటి మహేష్, నాయకులు ఉన్నారు.

బిహార్ గవర్నర్‌కు సాదర స్వాగతం



విమానాశ్రయం నుంచి బయటకు వస్తున్న రాజేంద్ర విశ్వనాథ్

గోపాలపట్నం: బిహార్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌కు సోమవారం విశాఖ విమానాశ్రయంలో సాదర స్వాగతం లభించింది. ఆయనకు ఉన్నతాధికారులు, పోలీసులు స్వాగతం పలికారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం విశాఖ వచ్చారు. ఐసీఐడీ సదస్సులో పాల్గొనున్నారు.

డీటీవోగా సుధాకరరావు



సుధాకరరావు

మహారాణిపేట: జిల్లా ట్రెజరీ అధికారి (డీటీవో)గా యడ్లపాటి సుధాకరరావు నియమితులయ్యారు. మంగళవారం ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇంతవరకు ఆయన పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేశారు. ఖాళీగా ఉన్న విశాఖ జిల్లా డీటీవోగా సుధాకరరావును నియమించారు. ప్రస్తుతం విశాఖ జిల్లా ఇన్‌చార్జి డీటీవోగా కాకినాడ జిల్లా డీటీవో శ్రీనివాసరావు పనిచేస్తున్నారు.

ముగిసిన విజిలెన్స్ వారోత్సవాలు



మాట్లాడుతున్న పోర్టు చైర్మన్ అంగముత్తు

దొండపర్తి: విశాఖ పోర్టు అథారిటీ(వీపీఏ), డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(డీసీఐఎల్) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన విజిలెన్స్ వారోత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా సోమవారం సాంబమూర్తి ఆడిటోరియంలో ముగింపు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీపీఏ చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తుతో పాటు డీసీఐఎల్ ఎండీ అండ్ సీఈఓ కెప్టెన్ ఎస్.దివాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆన్‌లైన్ కంప్లెయింట్ పోర్టల్‌ను ప్రారంభించారు. పోర్టు అభివృద్ధికి కృషి చేస్తున్న అధికారులు, సిబ్బందిని అభినందించారు. గత నెల 30 నుంచి ఈ నెల 5వ తేదీ వరకు జరిగిన విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, పెయింటింగ్ ఇలా పలు విభాగాల్లో పోటీ నిర్వహించారు. ఇందులో విజేతలకు పోర్టు చైర్మన్ అంగముత్తు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

నేడు బోనిలో రైతు భరోసా: కలెక్టర్

ఆనందపురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమం మండలంలో బోని పంచాయతీ వేదికగా మంగళవారం నిర్వహించనున్నట్టు కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు. జిల్లాలో అర్హులైన 28,449 మంది రైతులకు రూ.11.82 కోట్ల నిధులు నేరుగా వారి ఖాతాల్లో జమ చేయనున్నారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతులమీదుగా పుట్టపర్తిలో ప్రారంభం కానుంది.

స్కూల్ బస్సులపై కేసులు

గోపాలపట్నం: నిబంధనలు ఉల్లంఘించిన మూడు స్కూల్ బస్సులపై కేసులు నమోదు చేశామని ఉప రవాణా శాఖ కమిషనర్ రాజారత్నం తెలిపారు. నగరంలో పలు చోట్ల స్కూల్ బస్సులపై అధికారులు తనిఖీలు చేపట్టారన్నారు. ఈ తనిఖీలు కొనసాగుతాయని నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.





పాత గాజువాకలో జరిగిన బహిరంగ సభకు హాజరైన జనసందోహంలో ఓ భాగం(ఇన్‌సెట్) సామాజిక సాధికార యాత్రను ప్రారంభిస్తున్న వైఎస్సార్ సీపీ రీజినల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి

జనవాక

జనం.. ప్రభంజనం.. కెరటం ఎగిసివచ్చినట్టు... నేలే కనిపించనంతగా జనమే జనం. సామాజిక సాధికార యాత్ర బహిరంగ సభతో పాత గాజువాక కాస్తా జనవాకగా మారిపోయింది. సభాస్థలి జనంతో నిండిపోయింది. నేతల స్వరం జనం గొంతుకైంది. ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తుంటే జనం జై జగన్ అంటూ నినదించారు. విశ్వసనీయత పెంచేలా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతోందని మంత్రులు వ్యాఖ్యానించారు. అడుగడుగునా ఆత్మీయంగా చప్పట్లతో సభాస్థలి మార్మోగింది.

- గాజువాకలో సామాజిక సాధికార యాత్రకు తరలొచ్చిన జనం
- యాత్ర విజయవంతంతో వైఎస్సార్‌సీపీ కేడర్ ఉత్సాహం



సభలో మాట్లాడుతున్న మంత్రి సీదిరి అప్పలరాజు

గాజువాక : పాతగాజువాక జంక్షన్ జనసంద్రంగా మారింది. సామాజిక సాధికార యాత్రలో భాగంగా సోమవారం సాయంత్రం నిర్వహించిన బహిరంగ సభకు జనం భారీగా తరలివచ్చారు. దీంతో 60 అడుగుల రోడ్డు కనుచూపు మేరలో ఇసుకేస్తే రాలనంతగా జనంతో నిండిపోయింది. సభలో మంత్రులు, ప్రజాప్రతినిధుల ప్రసంగాలకు జనం నీరాజనం పట్టారు. ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు రావాలన్న విషయాన్ని వివరిస్తూ వారు చేసిన ప్రసంగాలు ఆలోచింపజేశాయి. రాష్ట్ర పశుసంవర్ధక శాఖా మంత్రి సీదిరి అప్పలరాజు తన ప్రసంగంలో అనేక సమస్యలను స్పృశించడంతోపాటు వాటి పరిష్కారానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేసిన కృషిని వివరించారు. అవే సమస్యలను గత టీడీపీ ప్రభుత్వ హయాంలో వెనక్కి నెట్టేసిన వైనాన్ని స్పష్టం చేస్తూ ప్రసంగించారు. ఇన్నాళ్లు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు జరిగిన అన్యాయం, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో జరుగుతున్న న్యాయాన్ని వివరిస్తూ ఆయా వర్గాలు అండగా నిలవాలని కోరారు. రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజల జీవన స్థితిగతులు మెరుగైన అంశాలను సోదాహరణంగా వివరించారు. అభివృద్ధిని ఎలా చూడాలి, జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధితో రాష్ట్రం ఏ విధంగా ముందుకు సాగుతోంది వంటి విషయాలను వివరించారు. సభలో ఎంపీ నందిగాం సురేష్ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మేయర్ గొలగాని హరివెంకట కుమారి, ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ బాష తదితరుల ప్రసంగాలకు జనం నుంచి అనూహ్య స్పందన లభించింది. వైఎస్సార్‌సీపీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వంగపండు ఉషారాణి ఆధ్వర్యంలో జానపద కళాకారులు పాటలు నృత్యాలతో హోరెత్తించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వాసుపల్లి గణేష్‌కుమార్, ఎమ్మెల్సీలు వంశీకృష్ణ శ్రీనివాస్, వరుదు కల్యాణి, కుంభా రవిబాబు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, సమన్వయకర్త కె.కె.రాజు, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్‌రెడ్డి, పార్టీ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు దామా సుబ్బారావు, పీలా ఉమారాణి, మాజీ మంత్రి బాలరాజు, మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్‌రావు, నియోజకవర్గం పరిశీలకులు ఐ.హెచ్ ఫారూఖీ, చింతలపూడి వెంకట్రామయ్య, తిప్పల గురుమూర్తిరెడ్డి, రొంగల జగన్నాథం, కార్పొరేషన్ చైర్మన్లు పేర్ల విజయచందర్, పిల్లా సుజాత, వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి కొండా రాజీవ్‌గాంధీ, పార్టీ జోనల్ విభాగం, జిల్లా విభాగం ఇన్‌చార్జిలు మారుతీ ప్రసాద్, అల్లంపల్లి రాజుబాబు, పీలా వెంకటలక్ష్మి, తుల్లి చంద్రశేఖర్, బి.పద్మావతి, బోని శివరామకృష్ణ, అడ్డాల కృపాజ్యోతి, కార్పొరేటర్లు భర్కత్ అలీ, తిప్పల వంశీరెడ్డి, రెయ్యి వెంకటరమణ, బొడ్డు నర్సింహపాత్రుడు, మహ్మద్ ఇమ్రాన్, గుడివాడ సాయి అనూష, ఉరుకూటి చందు, రాజాన రామారావు, భూపతిరాజు సుజాత, ఇల్లపు వరలక్ష్మి, కార్పొరేషన్ డైరెక్టర్ యువశ్రీ, ముఖ్య నాయకులు రోజారాణి, రాజాన వెంకటరావు, ధర్మాల శ్రీను, ఎస్ఎండి గౌస్, బొడ్డ గోవింద్, పల్లా చినతల్లి, బోగాది సన్ని, సిరట్ల శ్రీనివాస్, దొడ్డి రమణ, కోమటి శ్రీనివాసరావు, పూర్ణానందశర్మ, మాటూరి శ్రీనివాసరావు, వాసుగౌడ్, పేడాడ రమణి కుమారి, జీలకర్ర నాగేంద్ర, మార్టుపూడి పరదేశి తదితరులు పాల్గొన్నారు.



గాజువాకలో బైక్ యాత్రలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

బీసీల అభ్యున్నతికి ప్రాధాన్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ. చిత్రంలో వైఎస్సార్ సీపీ రీజినల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, మేయర్ హరివెంకటకుమారి, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ఎమ్మెల్సీలు కల్యాణి, రవిబాబు

ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

పెదగంట్యాడ: బీసీలు అంటే బ్యాక్‌వర్డ్ క్యాస్ట్ కాదని, బ్యాక్ బోన్ క్లాస్ అనే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీలకు ప్రాధాన్యం ఇచ్చారని ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. స్థానిక బీసీ రోడ్డులోని టీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. మంత్రి వర్గంలో 17 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చోటు కల్పించారని గుర్తు చేశారు. ఆయా వర్గాలను అభివృద్ధి పథంలో నడిపేందుకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారని చెప్పారు. అందుకే సామాజిక సాధికార యాత్రకు ఆయా వర్గాల ప్రజలు నీరాజనం పడుతున్నారని తెలిపారు. గాజువాక నియోజకవర్గంలో రూ.1,800 కోట్లతో అభివృద్ధి పనులు చేశారని, సంక్షేమ పథకాలకు రూ.1,800 కోట్లు ఖర్చు చేశారని వివరించారు. ఉత్తరాంధ్రలోని కాపుల కోసం తూర్పు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతోపాటు అనేక పదవుల్లో కూడా చోటు కల్పించారన్నారు.

బస్సు యాత్రకు విశేష ఆదరణ : వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు కోలా గురువులు

సామాజిక సాధికార బస్సు యాత్రకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు కోలా గురువులు అన్నారు. ఇచ్ఛాపురం నుంచి చిత్తూరు వరకూ నిర్వహిస్తున్న ఈ యాత్రకు అనూహ్య స్పందన లభిస్తోందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో 175కి 175 సీట్లు సాధించేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.

జగన్‌మోహన్‌రెడ్డికి తిరుగులేదు : ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

గాజువాక నియోజకవర్గాన్ని గత 50 సంవత్సరాలుగా పట్టి పీడిస్తున్న సమస్యలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిష్కరించారని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. ఇక్కడి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటిని పరిష్కరిస్తున్నారని కొనియాడారు. హౌస్ కమిటీ సమస్యను పరిష్కరించారన్నారు. సచివాలయం వ్యవస్థ ద్వారా హౌస్ కమిటీలో ఉన్న వారికి రిజిస్ట్రేషన్లు చేయించామన్నారు. వీటికి సంబంధించిన పట్టాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడానికి సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఏపీఐఐసీ, అగనంపూడి నిర్వాసితులకు న్యాయం చేశామన్నారు. అలాగే కర్ణవానిపాలెం నిర్వాసితుల ఆర్ కార్డుల సమస్యను పరిష్కరించి, వారికి కూడా భూమిని కేటాయించామన్నారు. గంగవరం పోర్టు కార్మికులకు న్యాయం చేశామని గుర్తు చేశారు.

అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం: మేయర్ హరివెంకటకుమారి

అన్ని ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని మేయర్ గొలగాని హరివెంకటకుమారి అన్నారు. విశాఖను అన్ని రంగాల్లో ముందుంచే విధంగా ప్రణాళికలు రూపొందించామన్నారు. విశాఖలోని పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చామని, విద్య, వైద్య రంగాలకు పెద్ద పీట వేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా విశాఖను పరిపాలన రాజధానిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారని, త్వరలోనే ఇక్కడి నుంచే పాలన సాగించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారని చెప్పారు. భవిష్యత్ ఇక మనదేనన్నారు.

ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ రీజినల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, ఎమ్మెల్సీలు వరుదు కల్యాణి, పల్లా చినతల్లి, కేకే రాజు, కుంభా రవిబాబు, దామా సుబ్బారావు పాల్గొన్నారు.

సర్కారు ఆస్పత్రులు సరికొత్తగా..

- వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి
- మిందిలో యూపీహెచ్‌సీ ప్రారంభం



మిందిలో పీహెచ్‌సీ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన వైఎస్సార్‌సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ సుబ్బారెడ్డి, మంత్రి అమర్‌నాథ్, ఎమ్మెల్యే నాగిరెడ్డి

అక్కిరెడ్డిపాలెం: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడమే లక్ష్యంగా కొత్త ఆస్పత్రుల నిర్మాణంతోపాటు ఉన్న ఆస్పత్రుల్లో సకల సౌకర్యాలు కల్పిస్తోందని వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. సోమవారం 68వ వార్డు మింది రాంనగర్ చెరువు పక్కన రూ.1.78 కోట్ల వ్యయంతో నిర్మించిన వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రం, ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌ను మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా జగనన్న ఆరోగ్య సురక్ష వంటి కార్యక్రమం ద్వారా పేదలకు వైద్య సేవలు అందించిన దాఖలాలు లేవన్నారు. మిందిలో పీహెచ్‌సీ చాలా అద్భుతంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అన్ని రంగాల్లో 65 శాతం అవకాశం కల్పించారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలతోపాటు అన్ని సామాజికవర్గాలు జగన్ పరిపాలనను మనసారా స్వాగతిస్తున్నారన్నారు. అనంతరం పీహెచ్‌సీ ఆవరణలో మొక్కలు నాటారు. వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మేయర్ గొలగాని హరివెంకట కుమారి, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, ఉత్తర సమన్వయకర్త, నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె.రాజు, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, సీఈసీ మెంబర్ గుడివాడ అప్పలరామ్మూర్తి, గాజువాక జోనల్ కమిషనర్ పి.సింహాచలం, వార్డు ఇన్‌చార్జి గుడివాడ లతీష్, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీలకర్ర నాగేంద్ర, డీపీఎంఓ డాక్టర్ ఉమావతి, డాక్టర్ విజయలక్ష్మి, నాయకులు వరదాడ వెంకటరమణ, సంగ్రాన నూకరాజు, ఈటి శ్యామలరావు, గొంతిన వెంకటలక్ష్మి, గొంతిన సత్యవతి, నేలపాటి సత్యవతి, ఎం.సత్యవతి, ఈటి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

రైతు బజార్ల ప్రక్షాళన

- అర్హత లేని 105 మంది రైతుల కార్డుల రద్దు
- మరో 229 మందికి నోటీసులు

మహారాణిపేట: ఉమ్మడి విశాఖ జిల్లాలో రైతు బజార్లలో ఏడాది కాలంగా హాజరుకాని 105 మంది రైతులకు సంబంధించి కార్డులను రద్దు చేసినట్టు జేసీ విశ్వనాథన్ తెలిపారు. వివిధ రైతు బజార్లలో 1,825 మందికి గుర్తింపు కార్డులు జారీ చేయగా.. ఏడాదిగా 105 మంది రైతు బజార్‌లో విక్రయాలు జరపడం లేదని వెల్లడించారు. తహసీల్దార్లు, మార్కెటింగ్ శాఖల అధికారులు నిర్వహించిన తనిఖీల్లో మరో 165 మంది అనర్హులున్నట్టు గుర్తించామని, వారికి నోటీసులు జారీ చేశామన్నారు. అర్హులైనప్పటికీ సంబంధిత ధ్రువపత్రాలు సరిగ్గా సమర్పించని మరో 64 మంది రైతులకు కూడా నోటీసులు జారీ చేసినట్టు వెల్లడించారు. ఈ మేరకు వారందరికీ పోస్టల్ ద్వారా నోటీసులు పంపించామన్నారు. నోటీసులు అందుకున్న రైతులు వారం రోజుల్లోగా సంబంధిత ధ్రువపత్రాలను జిల్లా వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ అధికారి, విశాఖ కార్యాలయంలో సమర్పించాలని, లేకుంటే రైతుబజార్ కార్డు రద్దు చేసేందుకు సంబంధిత రైతులు అంగీకరించినట్టుగా భావించి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

కేజీహెచ్‌లో కార్పొరేట్ వైద్య సేవలు

- రూ.5.16 కోట్లతో ఆధునిక వైద్య పరికరాలు
- సమకూర్చిన హెచ్‌పీసీఎల్



సీఎస్ఆర్ బ్లాక్‌లో వైద్య పరికరాల యూనిట్‌ను ప్రారంభిస్తున్న హెచ్‌పీసీఎల్ ఈడీ రత్నరాజ్, చిత్రంలో కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్ కుమార్

మహారాణిపేట: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన నాడు – నేడు పథకం, ప్రైవేటు కంపెనీల సీఎస్ఆర్ నిధుల సహకారంతో కేజీహెచ్‌లో ఎన్నో రకాల అభివృద్ధి పనులు చేశామని కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున పేర్కొన్నారు. ఆధునిక వైద్య పరికరాలు, వసతులు సమకూర్చడంతో కార్పొరేట్‌కు దీటుగా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. రూ.5.16 కోట్ల సీఎస్ఆర్ నిధులతో హెచ్‌పీసీఎల్ సమకూర్చిన ఆధునిక వైద్య పరికరాలను, ఆక్సిజన్ యంత్రాలను, స్ట్రెచర్లను ఆ సంస్థ ఈడీ వి.రత్నరాజ్, సీజీఎం కిరణ్ కుమార్, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్ కుమార్, ఇతర వైద్యాధికారులతో కలిసి స్థానిక సీఎస్ఆర్ బ్లాక్‌లో ప్రారంభించి అందుబాటులోకి తీసుకొచ్చారు. అనంతరం ఒక్కో పరికరం వద్దకు వెళ్లి పనితీరు, ప్రయోజనాలను నిపుణులు, వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించేందుకు అనుగుణంగా హెచ్‌పీసీఎల్ ముందుకొచ్చి సహకారం అందించడం అభినందనీయమన్నారు. ఆధునిక వసతులతో కూడిన తొమ్మిది అంబులెన్సులను కూడా అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. వీటన్నింటి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని, ప్రజలు తప్పకుండా సంతోషం వ్యక్తం చేస్తారని కలెక్టర్ పేర్కొన్నారు.

మా భాగస్వామ్యం సంతోషకరం

పేద ప్రజలకు వైద్య పరమైన సేవలందించే కార్యక్రమంలో భాగస్వాములం కావడం సంతోషకరమని, ఇలాంటి బృహత్తర కార్యక్రమం కార్యరూపం దాల్చడానికి కలెక్టర్ మల్లికార్జున చూపిన చొరవ, చేసిన కృషి అభినందనీయమని హెచ్‌పీసీఎల్ ఈడీ వి.రత్నరాజ్ పేర్కొన్నారు. సీఎస్ఆర్ కింద విద్య, వైద్య రంగానికి అధిక ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు. ఇదే చొరవతో భవిష్యత్‌లో మరిన్ని సేవలు అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీవో శ్రీనివాసరావు, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ నాయుడు, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్ కుమార్, ఆంధ్రా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.బుచ్చిరాజు, కేజీహెచ్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాస కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ రాధాకృష్ణ, డాక్టర్ రజిని, ఆంధ్రా మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ మన్మథరావు, డాక్టర్ రాజేంద్రప్రసాద్, గ్యాస్ట్రో ఎంట్రాలజీ హెచ్‌వోడీ డాక్టర్ గిరినాథ్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

తొలి రోజు సక్సెస్

- ప్రారంభమైన కార్డు 2.0 రిజిస్ట్రేషన్లు
- 30 నిమిషాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి
- రెండు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను సందర్శించిన డీఐజీ బాలకృష్ణ



మధురవాడ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లను పరిశీలిస్తున్న స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ డీఐజీ బాలకృష్ణ

దొండపర్తి: రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో ప్రవేశపెట్టిన నూతన విధానం తొలి రోజు సక్సెస్ అయింది. కార్డు 2.0 ద్వారా చేపట్టిన రిజిస్ట్రేషన్లు సూపర్ ఫాస్ట్‌గా పూర్తయ్యాయి. ఎటువంటి ఇబ్బంది లేకుండా కేవలం 30 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుండడంతో క్రయ విక్రయదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ల ప్రక్రియను సులభతరం చేసి వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం ఆన్‌లైన్ ద్వారా నూతన రిజిస్ట్రేషన్ విధానాన్ని సోమవారం నుంచి జిల్లాలో అమలు చేసింది. క్రయ విక్రయదారులు డాక్యుమెంట్ తయారు చేసుకోవడం నుంచి స్టాంప్ డ్యూటీ చెల్లింపుల వరకు అన్నీ ఆన్‌లైన్‌లోనే అందుబాటులోకి వచ్చాయి. ప్రధానంగా ఆన్‌లైన్‌లోనే టైం స్లాట్ ద్వారా నిర్దిష్ట తేదీ, సమయం తెలుస్తుండడంతో నిర్ణీత సమయానికి సంబంధిత రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళితే కేవలం 30 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తోంది. కార్డు 2.0 ద్వారా జరుగుతున్న రిజిస్ట్రేషన్ల తీరును స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ డీఐజీ జి.బాలకృష్ణ పరిశీలించారు. మధురవాడ, ద్వారకానగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళ్లి అక్కడ జరుగుతున్న రిజిస్ట్రేషన్లపై ఆరా తీశారు. నూతన విధానంలో జరిగిన రిజిస్ట్రేషన్లలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదని డీఐజీ బాలకృష్ణ తెలిపారు. దీనిపై ప్రజల్లో మరింత అవగాహన పెరిగితే ప్రతి ఒక్కరికీ సులభతరమైన, వేగవంతమైన ఈ నూతన రిజిస్ట్రేషన్ సేవలనే వినియోగించుకుంటారని పేర్కొన్నారు.

దళితుల పక్షపాతి సీఎం జగన్


మాట్లాడుతున్న అల్లంపల్లి రాజబాబు

కొమ్మాది: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దళితుల పక్షపాతి అని వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ విభాగం జోనల్ ఇన్‌చార్జ్ అల్లంపల్లి రాజబాబు అన్నారు. సోమవారం ఎండాడలోని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువతను తప్పుదోవ పట్టించే విధంగా తెలుగుదేశం పార్టీకి చెందిన ఆరేటి మహేష్ వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ నుంచి దళితులు రాజీనామా చేయాలని మహేష్ చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పుపట్టారు. ఏయూలో చదువుకోసం వచ్చిన మహేష్ దళిత నాయకుడిగా ఎదిగి దళితులలే విమర్శించే స్థాయికి చేరడం సిగ్గుచేటన్నారు.అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తున్న పార్టీ వైఎస్సార్‌సీపీ అన్నారు. అటువంటి పార్టీని, పార్టీ నేతలను కానీ విమర్శించే స్థాయి మహేష్‌కు లేదన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రెయ్యి వెంకటరమణ, కేవీ శశికళ, డా. బంగారయ్య, ఎస్సీ విభాగం అధ్యక్షుడు శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎయిర్‌పోర్టుకు కొత్త రూపు


కార్ పార్కింగ్ వరకు విస్తరించనున్న కనోపీ ఇదే..

- విమానాశ్రయ ప్రాంగణంలో మార్పులు
- వచ్చేవారికి, వెళ్లేవారికి వేర్వేరు మార్గాలు
- ప్రస్తుత మూడు లైన్లను ఏడు లైన్లకు విస్తరణ
- ఇందుకోసం రూ.20 కోట్ల వ్యయం
- వచ్చే నెలలో టెండర్లు, ఫిబ్రవరిలో పనులు మొదలు

సాక్షి, విశాఖపట్నం: విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయం కొత్త రూపును సంతరించుకోనుంది. ఈ ప్రాంగణం మరిన్ని సొబగులతో ఎంతో సుందరంగా మారనుంది. ప్రయాణికులు సులభంగా రాకపోకలు సాగించేందుకు వీలుగా మార్పులు, చేర్పులతో పాటు రోడ్ల విస్తరణకు మార్గం సుగమమైంది. ప్రస్తుతం జాతీయ రహదారి నుంచి ఎయిర్‌పోర్టులోకి ప్రవేశించిన వాహనాలు ప్రయాణికులను దించడం, ఎక్కించుకోవడం జరుగుతోంది. అనంతరం అక్కడ నుంచి అదే మార్గంలో ముందుకు వెళ్లి కుడి వైపు తిరిగి హైవేపైకి వెళ్తున్నాయి. ఇకపై అలా కాకుండా అరైవల్, డిపాచర్ ప్రయాణికుల వాహనాలు వేర్వేరుగా వెళ్లేలా ఏర్పాట్లు చేస్తున్నారు. విమానాల్లో వెళ్లేందుకు


అరైవల్, డిపాచర్ వాహనాలు వెళ్లే రోడ్లు నిర్మాణం ఇక్కడ నుంచే..

వచ్చిన ప్రయాణికుల వాహనాలు, ఇతర వాహనాలు అరైవల్ పాయింట్ ఎదురుగా నేరుగా వెళ్లిపోయేలా రోడ్డును నిర్మిస్తారు. అలాగే విమానాల్లో వచ్చిన ప్రయాణికులు డిపాచర్ పాయింట్ ఎదురు నుంచే వెళ్లేలా మరో రోడ్డును నిర్మించనున్నారు. దీంతో విమాన ప్రయాణికుల వాహనాలు మునుపటిలా చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఉండదన్న మాట! ఇలా అరైవల్‌కు ఒకటి, డిపాచర్ ప్రయాణికులకు మరొకటి విడివిడిగా ప్రత్యేక రోడ్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ రోడ్లను జాతీయ రహదారికి అనుసంధానం చేస్తారు.

మూడు లైన్లు ఇక ఏడు

విశాఖపట్నం విమానాశ్రయానికి రానురాను ప్రయాణికుల సంఖ్య పెరుగుతోంది. కోవిడ్‌కు ముందు ఏటా 2.85 మిలియన్ల మంది ఈ ఎయిర్‌పోర్టు నుంచి రాకపోకలు సాగించేవారు. కోవిడ్ ప్రభావంతో ఆ తర్వాత విమాన సర్వీసులతో పాటు ప్రయాణికుల సంఖ్య కూడా క్షీణించింది. మళ్లీ ఈ ఏడాది నుంచి కోవిడ్‌కు ముందు పరిస్థితికి చేరుకుంటోంది. ఫలితంగా ప్రయాణికుల రద్దీ ఊపందుకుంది. ప్రస్తుతం ఈ విమానాశ్రయం ప్రాంగణంలో మూడు రోడ్లు ఉన్నాయి. ముందు ముందు ప్రయాణికుల తాకిడిని దృష్టిలో ఉంచుకుని ఇకపై వీటిని ఏడు రోడ్లుగా విస్తరించనున్నారు. దీని వల్ల ఎయిర్‌పోర్టులోకి వాహనాలు సులభంగా రాకపోకలు సాగించేందుకు వీలు కలుగుతుంది. పైగా ట్రాఫిక్ సమస్య తలెత్తదు.

కనోపీల విస్తరణ కూడా..

మరోవైపు ఎయిర్‌పోర్టుకు ఆనుకుని ఎదురుగా అటూ, ఇటూ కనోపీలున్నాయి. వీటిలో ఇప్పుడు కార్ పార్కింగ్ వైపు ఉన్న కనోపీని చివరి వరకు విస్తరించనున్నారు. దీనివల్ల ఫుట్‌పాత్ నుంచి ఎయిర్‌పోర్టు బిల్డింగులోకి వెళ్లే ప్రయాణికులు వర్షాలకు తడిసిపోయే వీలుండదు. వీటితో పాటు ఈ విమానాశ్రయంలో సైనేజి బోర్డులు కూడా ఏర్పాటు చేస్తారు. వీటన్నిటికి రూ.20 కోట్లు వెచ్చించనున్నారు. ఇలా రోడ్లు, కనోపీల విస్తరణ, సైనేజి బోర్డుల ఏర్పాటు వంటి వాటితో విశాఖ విమానాశ్రయం మరింత శోభాయమానంగా మారనుంది.

డిసెంబరులో టెండర్లు



విశాఖ విమానాశ్రయానికి ప్రయాణికుల తాకిడి పెరుగుతున్న దృష్ట్యా వారికి మరిన్ని సౌకర్యాలు పెంచేలా చూస్తున్నాం. ఇందుకనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నాం. ఈ ఎయిర్‌పోర్టులో రూ.20 కోట్లతో చేపట్టబోయే పనులకు ప్రణాళిక సిద్ధమైంది. డిసెంబరులో టెండర్లను పిలుస్తారు. టెండర్లు ఖరారయ్యాక ఫిబ్రవరిలో పనులు మొదలు పెడతారు. ఆ తర్వాత తొమ్మిది నెలల్లో పూర్తి చేస్తారు.

– ఎస్.రాజారెడ్డి, డైరెక్టర్, విశాఖ విమానాశ్రయం

టీడీపీలో బయటపడ్డ వర్గ విభేదాలు

మధురవాడ: భీమిలి నియోజకవర్గంలోని టీడీపీలో వర్గ రాజకీయాలు సోమవారం ఒక్కసారిగా బయటపడ్డాయి. తమ ఆధిపత్యానికి కాస్త గండిపడినా ఏమాత్రం సహించలేని స్థితిలో ఆ పార్టీ నాయకులుండడంతో కార్యకర్తలు కంగుతిన్నారు. ఇందుకు మధురవాడలోని 5వ వార్డు టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్పొరేటర్ హేమలత జన్మదిన వేడుకలు వేదికగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ తండ్రి లక్ష్మణరావు భారీ ఏర్పాట్లు చేశారు. అయితే భీమిలి నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి కోరాడ రాజబాబు, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మధ్య కొన్నేళ్లుగా కోల్డ్ వార్ నడుస్తోంది. సోమవారం కార్పొరేటర్ జన్మదిన వేడుకలకు వీరితోపాటు టీడీపీ ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, జనసేన నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఇంతవరకు అంతా సజావుగానే ఉన్నా... గంటా శ్రీనివాసరావు కార్యక్రమానికి రావడంతో తన నియోజకవర్గంలోకి ఆయన రావడం ఏమిటని అలకపూని, అసహనానికి గురైన రాజబాబు వేరే కార్యక్రమం ఉందంటూ అక్కడి నుంచి వెళ్లిపోయాడు. కనీసం కేక్ కూడా కట్ చేయకముందే మధ్యలోనే వెళ్లిపోయాడు. ఇలా ఒక్కసారిగా వర్గ విబేధాలు బహిర్గతం కావడంతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు కంగుతిన్నారు.

2100 మంది రోగుల గుర్తింపు

సీతంపేట: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 30వ తేదీ నుంచి నేటి వరకు జరిగిన కంటి వెలుగు శిబిరాలలో సుమారు 1,600 క్యాటరాక్ట్ కేసులు, 500 ఇతర రిఫరల్ కేసులు గుర్తించినట్టు ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ పి.విశ్వామిత్ర తెలిపారు. వీరందరికి సత్వర వైద్యం అందేలా ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్, ప్రత్యేక అవుట్ పేషెంట్ విభాగాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ ప్రత్యేక విభాగంలో రోగులను తనిఖీ చేసి ఆపరేషన్‌కు అవసరమైన వారిని ప్రత్యేక బ్లాక్ వైద్యం అందజేస్తామన్నారు. కళ్లద్దాలు అవసరమైనవారికి ప్రభుత్వమే ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు.

మెంటల్ హెల్త్ రివ్యూ బోర్డు చైర్‌పర్సన్ పోస్టు భర్తీకి నోటిఫికేషన్

మహారాణిపేట: ప్రభుత్వ మెంటల్ హెల్త్ రివ్యూ బోర్డు చైర్‌పర్సన్ పోస్టు భర్తీ కోసం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కేవీ రామిరెడ్డి నోటిఫికేషన్ జారీ చేశారు. వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ ఆదేశాల ప్రకారం కాంట్రాక్ట్ పద్ధతిలో ఈ పోస్టు భర్తీ చేయనున్నారు. ఆసక్తి ఉన్నవారు దరఖాస్తులను https//visakhapatnam.nic.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. మంగళవారం నుంచి పదో తేదీ సాయంత్రం 5 గంటల్లోపు ప్రభుత్వ మానసిక వైద్యశాల, పెదవాల్తేరు, విశాఖపట్నంలో దరఖాస్తులు సమర్పించాలని సూపరింటెండెంట్ కోరారు.

నేటితో ముగియనున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

మహారాణిపేట: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు మంగళవారంతో ముగియనున్నాయి. మంగళవారం ఆరు ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించనున్నారు. జోన్-2లో పిఠాపురం కాలనీలో వైఎస్సార్ నగర్-2లోను, యూపీహెచ్‌సీ పీఎంపాలెం పరిధిలో పీఎంపాలెంలోను, మిథిలాపురి వుడా కాలనీ యూపీహెచ్‌సీ పరిధిలో స్వతంత్రనగర్-2, యూపీహెచ్ రుషికొండ దయాల్ నగర్‌లోను, యూపీహెచ్‌సీ స్వతంత్ర నగర్ పరిధిలో ఎన్‌జీజీవో లే అవుట్, యూపీహెచ్‌సీ శ్రీకృష్ణ పురం పరిధిలో శ్రీకృష్ణపురంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్టు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు తెలిపారు. అలాగే సోమవారం 21 ప్రాంతాల్లో వైద్య శిబిరాలను నిర్వహించి, 10,037 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి డాక్టర్ బి.ఉమావతి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి జర్నలిస్టుల క్షీరాభిషేకం


సీం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న శ్రీనుబాబు

దాబాగార్డెన్స్: రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు 3 సెంట్ల స్థలాన్ని కేటాయిస్తూ క్యాబినెట్‌లో తీర్మానం చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి శ్రీనుబాబు, ఏపీడబ్ల్యూజేఎఫ్ విశాఖ శాఖ అధ్యక్షుడు పోతుమహంతి నారాయణ్, జర్నలిస్టులు క్షీరాభిషేకం నిర్వహించారు. జైజై జగన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అనంతరం వృద్ధులకు వస్త్రాలు, విద్యార్థులకు నోట్‌బుక్స్, పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ నాయకులు ఇరోతి ఈశ్వరరావు, కృష్ణవేణి, భగవాన్, రవిశంకర్, నగేష్, స్వామి వివేకానంద సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, సభ్యులు పాల్గొన్నారు.

19 కిలోల గంజాయి స్వాధీనం

తాటిచెట్లపాలెం : విశాఖపట్నం రైల్వేస్టేషన్‌లో అక్రమంగా గంజాయి తరలిస్తున్న నిందితులను గవర్నమెంట్ రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జీఆర్పీ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం... విశాఖపట్నం డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ రైల్వే పోలీసు (డీఎస్‌ఆర్పీ) ఆదేశాలతో జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ ధనుంజయనాయుడు ఆధ్వర్యంలో ఎస్‌ఐ వి.బాలాజీరావు, జీఆర్పీ, ఆర్పీయఫ్ సిబ్బంది విశాఖపట్నం రైల్వేస్టేషన్‌లో తనిఖీలు నిర్వహించారు. ఆ సమయంలో ఒడిశాకు చెందిన డి.తగిల(25), బిజయ గౌలారి(19), ఓ బాలుడి బ్యాగులు తనిఖీ చేయగా సుమారు 19 కేజీల గంజాయి లభించింది. విశాఖపట్నం నుంచి హైదరాబాద్‌కు రైలులో గంజాయి తరలించేందుకు వీరు తీసుకెళ్తున్నట్లు విచారణలో అంగీకరించారు. నిందితులను కోర్టులో హాజరుపరిచారు.

రెండు స్పాలపై కేసు

బీచ్‌రోడ్డు: నగరంలో నిబంధనలు విరుద్ధంగా నడుపుతున్న 21 స్పాలపై దాడులు చేయగా రెండు స్పాలపై కేసులు నమోదు చేశారు. నగర పోలీసు కమిషనర్ రవిశంకర్ ఆదేశాల మేరకు విశాఖలో పలు స్పాలపై ఆదివారం దాడులు చేశారు. ఇందులో త్రీ టౌన్ పరిధిలో ది ఆలీవ్, రిలాక్స్ మసాజ్ కేంద్రాలపై కేసులు నమోదు చేసి, నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నట్టు మూడో పట్టణ సీఐ రామారావు చెప్పారు.

మళ్లీ వచ్చేది జగన్ ప్రభుత్వమే


వైఎస్సార్‌సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డికి కేక్ తినిపిస్తున్న ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, చిత్రంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు,ఎమెల్సీలు వరుదు కల్యాణి, రవీంద్ర తదితరులు

వైఎస్సార్‌సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి

కొమ్మాది: నాటి సంకల్ప యాత్రలో ఇచ్చిన హామీల న్నీ నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతోందని వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. 2024లో కూడా తిరిగి జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వమేనని వస్తుందని స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీ అధినేతగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్ప యాత్రకు ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో సోమవారం వైవీ సుబ్బారెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసంకల్ప యాత్రలో వివిధ వర్గాల నుంచి వినతులు స్వీకరించి వాటిని మేనిఫెస్టోలో చేర్చి నవరత్నాలకు శ్రీకారం చుట్టారన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన వెంటనే నవరత్నాల పథకాలను ఆయన ప్రవేశపెట్టి దిగ్విజయంగా కొనసాగిస్తున్నారని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, మహిళా విభాగం అధ్యక్షురాలు కృపా జ్యోతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ఎమ్మెల్సీలు వరుదు కల్యాణి, రవీంద్ర బాబు, పార్టీ ఉత్తర సమన్వయకర్త కేకే రాజు, మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయకుమార్, పసుపులేటి బాలరాజు, పరిశీలకులు రవిరెడ్డి, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు పిల్లా సుజాత, పేర్ల విజయ్ చందర్, అనూషా పట్నాయక్, సుజాత, పేడాడ రమణకుమారి, మాధవి, కొల్లి సింహాచలం, కాశీవిశ్వ నాథ్, మొల్లి అప్పారావు, చంద్రశేఖర్ యాదవ్, పద్మావతి, మారుతి ప్రసాద్ పాల్గొన్నారు.

'మేయర్ గారూ..అధికారులు స్పందించడం లేదు'

'జగనన్నకు చెబుదాం'లో పలువురు ఫిర్యాదు


ఫిర్యాదులు స్వీకరిస్తున్న మేయర్ హరి వెంకటకుమారి

దాబాగార్డెన్స్: మేడం.. మా సమస్య పరిష్కారం కాలేదు. ఇప్పటికే పలు మార్లు స్పందనలో ఫిర్యాదు చేశాం. కానీ అధికారులు ఎవరూ స్పందించడం లేదని పలువురు ఫిర్యాదుదారులు సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో మేయర్ గొలగాని హరివెంకట కుమారి వద్ద వాపోయారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో 83 వినతులు వచ్చాయి. మేయర్ ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ ప్రజలు అందజేసిన అర్జీలు నిర్ణీత సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అందిన ఫిర్యాదులు ఎన్ని పరిష్కరించారో వచ్చే వారం నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు, ప్రధాన ఇంజినీరు రవికృష్ణరాజు, ప్రధాన సిటీప్లానర్ సురేష్, ప్రధాన వైద్యాధికారి నరేష్‌కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరావు, కార్యదర్శి పి.నల్లనయ్య పలువురు అధికారులు పాల్గొన్నారు.

పోలీసు స్పందనకు 69 ఫిర్యాదులు


ఫిర్యాదుదారుల సమస్యలు తెలుసుకుంటున్న సీపీ రవిశంకర్

దొండపర్తి: స్పందనలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం పోలీస్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 69 ఫిర్యాదులు వచ్చాయి. సీపీ స్వయంగా ఫిర్యాదులు స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిపై సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వరమే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏడీసీపీ (అడ్మిన్) ఎం.ఆర్.కె.రాజు, లీగల్ అడ్వైజర్ పీవీ రామకృష్ణతో పాటు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏసీపీలు, అన్ని పోలీస్‌స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించండి

మహారాణిపేట: జగనన్నకు చెబుదాం అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి, సత్వరమే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కేఎస్ విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జేసీ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చే అర్జీలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో అవసరమైతే వ్యక్తిగతంగా తనిఖీ చేయాలన్నారు. సోమవారం నిర్వహించి జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో మొత్తం 190 వినతులు అందాయి. రెవెన్యూ శాఖకు 68, జీవీఎంసీకి 58, పోలీసు శాఖకు 14, ఇతర శాఖలకు 50 అందాయి. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, ఆర్డీవో హెస్సైన్ సాహెబ్, పోలీసు, మున్సిపల్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

డిసెంబర్‌లో క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్‌పో


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ

మద్దిలపాలెం: శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖకు ఉజ్వల భవిష్యత్తు ఉందని ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. ఆర్‌అండ్‌బీ వద్ద ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్‌పో కర్టన్‌రైజర్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. సంస్థ చైర్మన్ సాయి, ప్రెసిడెంట్ వి.ధర్మేంద్ర, సీహెచ్ గోవిందరాజు, ప్రధాన కార్యదర్శులు వి.శ్రీను, శ్రీనివాసరావు, నారెడ్కో రాష్ట్ర అధ్యక్షుడు చక్రధర్, నార్త్‌జోన్ చైర్మన్ ఏ.రమేష్ బాబు, ఎస్‌బీఐ అధికారి రవీంద్రకుమార్, ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ ఐ.బాల సుబ్రమణ్యంతో కలిసి ఎంపీ ఎంవీవీ బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 23 నుంచి 25 వరకు బీచ్‌రోడ్డులోని గాదిరాజు ప్యాలస్‌లో క్రెడాయ్ 9వ ప్రాపర్టీ ఎక్స్‌పో నిర్వహించనున్నామని, దీనిని అందరూ సద్వినియోగం చేసుకొని సొంతింటి కలను నిజం చేసుకోవాలన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో విశాఖ ముందంజలో ఉందన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నెడ్‌క్యాప్ చైర్మన్ కేకే రాజు మాట్లాడుతూ ఈ ఎక్స్‌పో గేమ్ చేంజర్ అవుతుందని, విశాఖలో రాజధాని వస్తున్నందున రియల్ ఎస్టేట్ రంగం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. స్మార్ట్‌సిటీ మాజీ చైర్మన్ జీవీ మాట్లాడుతూ ఈ ఎక్స్‌పో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. క్రెడాయ్ స్టేట్ జనరల్ సెక్రటరీ శ్రీనివాసరావు , సంయుక్త కార్యదర్శులు బి.రాజా శ్రీనివాస్, బిల్డర్లు పాల్గొన్నారు.

బీమా సొమ్ము అందజేత


కనకరాజు భార్య సుగుణకు చెక్కు అందజేస్తున్న మేయర్ హరివెంకట కుమారి

దాబాగార్డెన్స్: జీవీఎంసీ నాన్ పీహెచ్ ఎంప్లాయిస్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలో సభ్యులకు కల్పిస్తున్న బీమా పథకం వారి కుటుంబాలకు భరోసా నిలుస్తోందని మేయర్ గొలగాని హరి వెంకటకుమారి అన్నారు. ఇటీవల మృతి చెందిన జీవీఎంసీ ఉద్యోగి ధనాల కనకరాజు కుటుంబానికి క్రెడిట్ సొసైటీ అధ్యక్షుడు వీవీ వామనరావు ఆధ్వర్యంలో బీమా సొమ్మును సోమవారం మేయర్ అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సొసైటీ సభ్యుడు విధి నిర్వహణలో మృతి చెందిన నేపథ్యంలో బీమా సొమ్ము రూ.1,58,664ను అతని భార్య సుగుణకు అందజేశామన్నారు. సొసైటీ అధ్యక్షుడు వామనరావు , సొసైటీ ఉపాధ్యక్షుడు బుద్ధ కాళిదాస్, కార్యదర్శి కారి యల్లయ్య, కోశాధికారి బుద్ధల తాతారావు, డైరెక్టర్ పాండురంగ, ప్రధాన కార్యదర్శి గుమ్మడి నరసింగరావు, డొక్కర పొలిపిల్లి, యల్లారావు పాల్గొన్నారు.